అపరిశుభ్ర నీరు

## మిషన్ భగీరథ నీటిలో పక్షి మాంసం ముద్దలు

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** పట్టణంలోని మండల సమభాయ ఆవరణలో ఉన్న ట్యాంకులో మిషన్ భగీరథ నీరును నింపి ఇంటింటికి నల్లాల ద్వారా అందిస్తున్నారు. ఎప్పటి లాగే ఉదయం నీటిని పట్టుకునే క్రమంలో నల్లా నుండి పక్షి యొక్క మాంసం ముద్దలు రావడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. మొన్న పక్షి ఈకలు వచ్చాయని వారు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఈ విధంగా జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పక్షి చనిపోయి చాలా రోజులు కావచ్చని, అధికారులు నెల రోజులకు ఒకసారి ట్యాంకును శుభ్రం చేసి ఉంటే ఇలా జరిగేది కాదన్నారు. వాటర్ ట్యాంకుకు పైకప్పు లేనందునే ఇలా జరిగిందని, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం తో అపరిశుభ్ర నీరు వస్తుందన్నారు. మిషన్ భగీరథ నీరు త్రాగాలని చెబుతున్న అధికారులు పరిశుభ్రంపై దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా ట్యాంకు శుభ్రపరిచి, వాటర్ ట్యాంకుకు తెరచి ఉన్న పైకప్పును మూసివేసి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలని కోరుతున్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## కేతకి ఆలయంలో బాల్కి ఎమ్మెల్యే పూజలు

**ఝరాసంగం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతి దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని ఆదివారం కర్నాటకలోని బాల్కి శాసన సభ్యులు ఈశ్వర్ ఖండ్రే దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకొని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేతకి ఆలయ కమిటీ చైర్మన్ నీల వెంకటేశం, అర్చకులు బసయ్య స్వామి, లింగయ్య స్వామి, వీర సంగయ్య స్వామి, మల్లికార్జున స్వామి, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహేందర్

## సమాచార హక్కు చట్టం సామాన్యులకు వజ్రాయుధం

**అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్**

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** సామున్యుల చేతిలో వజ్రాయుధం సమాచార హక్కు చట్టమని అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ అన్నారు. కౌన్సిల్ ఫర్ సిటిజేన్‌రైట్స్ (సీసీఆర్) సిద్దిపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో అదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన జాతీయ సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. 2005లో తెచ్చిన సమాచార హక్కు చట్టం సామాన్యుల చేతిలో వజ్రాయుధమన్నారు. దేశ పౌరులందరికీ పాలన వ్యవస్థపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతివ్యవస్థలో జరుగుతున్న పాలన విధానాన్ని తెలుసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. పట్టణాల్లో కాకుండా పల్లెల్లో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సీసీఆర్ వ్యవస్థాపక అధ్యక్షుఉల మంచకట్ల అనిల్‌కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పారదర్శక పాలన సాధ్యమన్నారు. అవినీతి నిర్మూలనే సీసీఆర్ మొదటి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సీసీఆర్ ప్రతినిధులు ప్రభు, దేవరాజు, శ్రీనివాస్, సాజిద్‌పాషా, గుండ్ల శివచంద్రం, మధు, కృష్ణ, మధు, స్వామి, న్యాయవాది పత్రి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు సీసీఆర్ సర్టిఫికెట్‌లు అందించారు.

## టిజిసిజిటిఎ జిల్లా కార్యవర్గం ఎంపిక




ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** జిల్లా టిజిసీజీటిఎ నూతన కార్యవర్గాన్ని అదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్య దర్శులుగా డాక్టర్ ఎస్.రమేష్‌బాబు, ఎం.శ్యామ్‌సుందర్, కోశాధికారిగా ఎం.మంజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.ప్రసాద్, యూనిట్ కార్యవర్గ సభ్యులు, అధ్యాపకులు డాక్టర్ పి. అయోధ్యరెడ్డి, డాక్టర్ సిహెచ్.మధుసూదన్, అధ్యాపకులు అభినందించారు.

## మంత్రి చేతుల మీదుగా గుమ్మడి ఎల్లయ్యకు అవార్డు



గుమ్మడి ఎల్లయ్య అవార్డు ప్రదానం చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

**శివ్వంపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** చిన్నగొట్టిముక్కుల గ్రామానికి చెందిన గుమ్మడి ఎల్లయ్యకు ఆదివారం హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అరుదైన గౌరవం దక్కింది. ప్రస్తుతం గుమ్మడి ఎల్లయ్య ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఆదివారం హైదరాబాద్ నగరంలోని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యాక్రమంలో గుమ్మడి ఎల్లయ్య అరుదైన గౌరవంగా దళిత రత్న అవార్డును మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మడి ఎల్లయ్య చేస్తున్న సేవలను గుర్తించి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎస్‌డీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బొర్ర వెంకన్న, నల్లగొండ జిల్లా అధ్యక్షులు భిక్షపతి, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సురేందర్, అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ఎడి. సుధాకర్ తదితరులు ఉన్నారు.

## యాదగిరికి దళితరత్న అవార్డు

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), ఏప్రిల్ 16, ప్రభాతవాత్త:**

రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబెద్కర్ 132వ జయంతిని పురస్కరానికి సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట గ్రామానికి చెందిన మండల యాదగిరి ఎంపిక కావడం జరిగింది. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఇశ్వర్ దళిత రత్న అవార్డును యాదగిరికి ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల ఐఖ్యత కోసం పోరాటం చేస్తూన్న యాదగిరి సేవలను గుర్తించి దళిత రత్న అవార్డును అందించడం జరిగిందన్నారు. జాతి కోసం పనిచేసే వారికి ఎప్పటికి గుర్తింపు ఉంటుందన్నారు. అవార్డుకు ప్రోత్సహించిన మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అదంకి దయాకర్, పిల్లి సుధాకర్, బైరి రమేస్, వేన్న రాజులకు యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



దళిత రత్న అవార్డు అందిస్తున్న మంత్రి కొప్పుల ఇశ్వర్



బీరంగూడలో మహాత్మా బసవేశ్వర విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

# బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం

**ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**

విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడి బోధనలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరువు నియోజకవర్గంలోని రామచంద్రాపురం డివిజన పరిధిలోని బీరంగూడ కమాన్ వద్ద ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి 30 లక్షల సొంత నిధులతో ఏర్పాటు చేసిన 12 అడుగుల కాంస్య బసవేశ్వర విగ్రహాన్ని ఎమ్మెల్యే, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, వీరశైవ బాధ్యులు, గురువులతో కలిసి ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన చేస్తోందన్నారు. సమాజంలో కులం, మతం, వర్ణం, లింగ విబేధాలు లేవని అందరూ ఒకటేనని 12వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు విశ్వవ్యాప్తంగా చాటి చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాడ్డాకే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రంలో బసవేశ్వర జయంతి ఉత్సవాలు అధికారంగా నిర్వహిస్తున్నారని, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కోకపేటలో వీరశైవ లింగాయత్‌ల భవనం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ కేటాయించిన 1 ఎకరం స్థలంలో భవన నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. బీరంగూడ గుట్టపై 1 వేయి గజాల స్థలాన్ని వీరశైవ లింగాయత్ కులస్థులకు కేటాయించి భవన నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. శాసన మండలి మాజీ చైర్మన్ వి భూపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిసి సంక్షేమ సభ్యులు శుభప్రద పాటిల్, పీఠాధిపతులు సమసమాజ నిర్మాణానికి బసవేశ్వరుడు చేసిన కృషిని అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యావసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, కార్పోరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, మెట్టుకుమార్ యాదవ్, ఎంపిపి అధ్యక్షులు దేవానంద్ ముదిరాజ్, జడ్పీటిసి సభ్యులు సుధాకర్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు జైపాల్‌రెడ్డి, గూడెం మదుసూధన్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ సమాజ్ బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

## 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు**

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** అన్నివర్గాలతో పాటు ముస్లింలకు గౌరవం ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయడం లేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో అదివారం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొనడానికి మంత్రి హరీష్‌రావు విచ్చేస్తున్న క్రమంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. దీంతో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని శాంతియుతంగా నిరసన తెలిపితే పోలీసుల చేత అరెస్టు చేయించడం సరికాదన్నారు. ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ ముస్లింలకు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలమే ముస్లింల అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే ముస్లింలు అభివృద్ధి చెందుతారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, మాజహర్ మాలిక్, వహాబ్, అస్మత్, మధు, గయాసుద్దీన్, ముస్తాక్ మున్న, కిరణ్‌రావు, అయుబ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల ప్రధాన కార్యదర్శి అన్నారు. ఆదివారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఉపాధి కూలీలకు రేటుతో సహా వారికి కావలసిన అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించే వారని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వెళ్లాక హాజరు,వాటి వివరాలు, కూలీలకు ఉన్న సౌకర్యాలను తిసివేసి అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. జాతీయ ఉపాధి హామి పథకాన్ని వ్యవసయానికి అనుసంధానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని అనుసంధానం చేస్తే అధికంగా గ్రామీణా ప్రాంతాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూములు, పనులు చేసేటువంటి రైతుల కూలీలకు రెండు రకాలుగా మేలు జరుగుతుందని ఆయన అన్నారు. లేని పక్షంలో ఉపాధి హామీ కూలీల ద్వారా నిరసన కార్యక్రమాలు కూడ చేపడుతామని ఆయన హెచ్చరించారు.



బిఆర్ఎస్ నేతలతో కార్యకర్త సుధాకర్‌రెడ్డి వాగ్వాదం

# కార్యకర్తలే పార్టీకి మూల స్తంబాలు

**ఆత్మీయ సమ్మేళనంలో జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ**

**జగదేవాపూర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే మూల స్థంబాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. అదివారం మండలకేంద్రంలోని కేషిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు లేకుండా నాయకులు లేరని తెలంగాణ అభివృద్ధి దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావుల సారధ్యంలో రాబోయే ఎన్నికలో లబిఅర్ఎస్‌ను గెలిపించాలన్నారు. సిఎం కెసిఅర్ జాతీయస్థాయి రాజకీయాల్లోకి వెళ్లారని అందరం అండగా నిలుద్దామన్నారు.

### బిఆర్ఎస్‌లో ఉద్యమ నేతలను పట్టించుకోని నాయకులు

పత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ముందుండి నడిపించిన కార్యకర్తలను బిఆర్ఎస్ నాయకులు పట్టించుకోవడంలేదని ఎన్నికలువస్తేనే కార్యకర్తలు గుర్తుకు వస్తారని పలువురు పార్టీ శ్రేణులు అవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఉంటేనే పార్టీ ఉంటుందని కార్యకర్తలను మరిస్తే నాయకులు ఉండరని హెచ్చరించారు. ఎన్నికలు వస్తేనే ఎన్నికల ఇంచార్జిలు కనిపిస్తారని మిగత సమయంలో కార్యకర్తలు గుర్తుకురారని మండిపడ్డారు. గజ్వేల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న సిఎం కెసిఅర్‌తో కార్యకర్తలను సమస్యలు చెప్పుకోవడానికి కల్పించేలా జిల్లా ముఖ్యనాయకులు చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు బాలశయంగౌడ్, సుధాకర్‌రెడ్డి, చిట్టి దేవేందర్‌రెడ్డి, మడుపు భూంరెడ్డి, రాచర్ల నరేష్, గుండా రంగారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మాదాసు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, కిరణ్‌గౌడ్, కావ్య దర్గయ్య, పరమేశ్వర్. కొట్టాల యాదగిరి, జంబుల శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణంపై కమిటీ సభ్యులకు సూచనలు చేస్తున్న విష్ణు

## ఆగమ శాస్త్రం ప్రకారమే రామాలయ పునర్నిర్మాణం

**-16 స్తంభాలతో ముఖద్వార మండపం**
**-బాలయంలో స్వామి వారికి నిత్య పూజలు**
**-టీటీడీ ఆగమ శాస్త్ర సలహాదారులు విష్ణు భట్టాచార్యులు**

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:** పట్టణంలోని పురాతమైన రామాలయ పునర్నిర్మాణం ఆగమ శాస్త్రం నియమ నిబంధనలకు అనుగుణంగానే చేపట్టాలని టీటీడీ ఆగమశాస్త్ర సలహాదారులు బ్రహ్మశ్రీ ఆచార్య విష్ణుభట్టాచార్యులు అన్నారు. ఆదివారం రామాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ పునర్నిర్మాణంపై భక్తులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా భక్తుల సందేహాలను కూడా నివృత్తి చేశారు. ఇప్పుడున్న పురాతన ఆలయాన్ని పూర్తిగా తొలగించి ఆగమ శాస్త్రం నిబంధనల ప్రకారం నూతన ఆలయాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఆలయంలోని స్వామి వారి విగ్రహాలను బాలాలయంలో ప్రతిష్టించి నిత్య పూజలు చేయాలని తెలిపారు. 16 స్తంభాలతో ముఖద్వార మండపాన్ని నిర్మించడంతో పాటు ఆలయం ఎదుట ధ్వజ స్థభాన్ని, ఆగ్నేయంలో రథ మండపం, యాగశాల, వంటశాలల నిర్మాణ, నైఋతిలో కార్యాలయాన్ని నిర్మించుకోవాలన్నారు. గర్భాలయం పనులను కూడా సూచించిన మేర చేపట్టాలన్నారు. సంవత్సరం లోపు ఆలయాన్ని పునర్నిర్మించి వచ్చే శ్రీరామ నవమికి స్వామివారి కళ్యాణోత్సవాన్ని యదా విధిగా జరిగేలా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రవచ నాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు బుజ్జరి కనకరాజు, పట్టణ సర్పంచి సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, ఆలయ కమిటీ సభ్యులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, దాదిగారి గంగాధర్, విగ్రం సుభాష్‌గౌడ్, కందుకూరి రవీందర్, రామచంద్రాచారి, రాగం సిద్ధు, డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల



వనదుర్గా మాత దర్శనానికి బారులుతీరిన భక్తుల(ఇన్‌సెట్‌లో దుర్గామాత)

**పాపన్నపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పరిసరాలు ఆదివారం అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆదివారం సెలవురోజు కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి పవిత్ర మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి బోనాలతో చేరుకుని అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివశర్మ, మురళీధర్‌శర్మ వేదమంత్రాలు వల్లిస్తుండగా నిర్వహించారు. ఎస్ఐ విజయ్‌కుమార్ బందబస్తును నిర్వహించారు.

## రైతుల మేలు కోసమే బ్యాంకు గోదాం నిర్మాణం

**డిసిసిబి చైర్మన్ దేవేందర్‌రెడ్డి**



బ్యాంకు, గోదాం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**కొండపాక, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :** రైతులకు మేలు చేయడానికి డిసిసిబి సేవలను విస్తరించడం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దుద్దెడలో డిసిసిబి బ్యాంక్, పిఎసిఎస్ గోదాం నిర్మాణానికి వైస్ ఎంపిపి, రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దేవి రవీందర్, సర ్పంచ్ అరెపల్లి మహదేవ్ గౌడ్‌తో కలిసి భూమి పూజ చేశారు. రైతులకు ఋణాలు ఇవ్వడానికి, రైతుల వద్ద ఉన్న డబ్బులను పొదుపు చేసుకోవడానికి బ్యాంక్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాం వల్ల రైతులకు వారి గ్రామంలోనే ఎరువులు, విత్తనాలు లభిస్తాయని తెలిపారు. దుద్దెడ గ్రామ ప్రజల అకాంక్ష మేరకు బ్యాంకును, గోదాంను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇతర బ్యాంకులకు ధీటుగా ప్రజలకు సేవలందించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఈజిఎస్ రాష్ట్ర సభ్యురాలు కొల సద్గుణ, ఎంపిటిసి గురజాడ బాలాజీ, ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, పిఎసిఎస్ డైరెక్టర్‌లు మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, పత్తి అంజనేయులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ నాయకులు హరికిషన్, పెద్దంకుల శ్రీనివాస్, రాజయ్య, చంద్రమౌళి, గోనే శ్రీనివాస్, మంచాల చిన్న శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసే దగ్ధం

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 16, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నివాస పూరి గుడిసే దగ్ధం అయిన సంఘటన మండల పరిధి గజగట్లపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రాములు నివాస పూరి గుడిసెకు మంటలు వ్యాపించి క్షణాల్లో కాలిబూడిదైంది. పశువుల కోసం ఉంచిన గడ్డివాము సైతం కాలిపోయింది. ప్రమాదంలో నిత్యావసర సరుకులు, బ్యాంకు, ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకాలు దగ్ధమై లక్ష రుపాయల ఆస్తి నష్టం జరిగిందని బాదితుడు రామయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు.



గజగట్లపల్లిలో దగ్ధం అవుతున్న పూరిగుడిసే

# అన్న దానానికి మించిన దానం మరొకటి లేదు

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని.. మానవసేవయే మాధవసేవ అని.. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శరభేశ్వరాలయంలో అదివారం కేదార్‌నాథ్ అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో తెలుగు వారి భోజనం అందించే ఏకైక లంగర్ కేధార్‌నాథ్ యాత్రికులకు సోన్ ప్రయాగ్ వద్ద ఉచితంగా మూడోసారి భోజనం అందించేందుకు పంపుతున్న ఆహార పదార్థాల లారీకి జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రక్తం గడ్డకట్టే మంచులో శివభక్తులకు దక్షిణ భారతదేశంలో మొదటి లంగర్ సిద్దిపేటలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. సేవభావం కలిగిన ప్రాంతాలు చాల తక్కువగా ఉంటాయని అందులో సిద్దిపేట ఒకటి అని చెప్పారు. హనుమాన్, అయ్యప్ప, శివదీక్ష పరులకు అన్నదానం చేసే కార్యక్రమంలో సిద్దిపేట మొదటి స్థానంలో ఉంటుందన్నారు. సేవ భావం కలిగిన ప్రజలు మన సిద్దిపేటలో ఉన్నారని తెలిపారు. భక్తి, సేవా, అభివృద్ధిలో అన్నింటిలో సిద్దిపేట అదర్శంగా నిలుస్తుందన్నారు. అరోగ్య సిద్దిపేటలో భాగంగా మితమైన ఆహారం తీసుకుంటే అమితమైన అరోగ్యం పొందవచ్చునని ఆహారపు అలవాట్లు మార్చుకోవాలన్నారు. నిత్యం యోగ ప్రాణాయామం, వాకింగ్ చేయాలన్నారు. ప్రస్తుతం సమాజం అధిక బరువుతో అనేక సమస్యలను ఎదుర్కొంటుందన్నారు. హైదారాబాద్‌లో 20 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కేదార్ నాథ్ అన్నదాన సేవ సమితికి తన వంతు సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ కేదార్‌నాథ్ అన్నదాన సేవ సమితి అధ్యక్షుడు చీకోటి మధుసూదన్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, కేదార్‌నాథ్ అన్నదాన సేవ సమితి ప్రతినిధులు, రాజనర్సు, సాయిరాం, పూజల చిన్నా, కాచం కాశీనాథ్, నందిని శ్రీనివాస్, మంకాల నవీన్‌కుమార్, జిల్లా శ్రీనివాస్, గంప శ్రీనివాస్, సాకి అనంద్, గంజి రాములు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని పారుపల్లి వీధిలోని శ్రీసత్యనారాయణస్వామి దేవాలయ వార్షికోత్సంలో పాల్గొని పూజలు చేశారు.



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్న ఘనత కెసిఆర్‌దే

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్**



ముస్లింలకు రంజాన్ కిట్స్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి, ఏప్రిల్ 16ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ ఆయా వర్గాలకు మేలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం గాంధీనగర్ డివిజన్ పరిధి లోని సబర్మతినగర్ ఆవరణలో ఉన్న మస్జిద్-ఏ-సుభాని వద్ద ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నిమతాలను గౌరవిస్తోందని, బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండుగలకు కొత్త బట్టలను పంపిణీ చేస్తున్నదన్నారు. ముస్లిం సంక్షేమానికి సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, వారి పిల్లల విద్యకోసం ప్రత్యేకంగా గురుకులాలను సైతం ఏర్పాటు చేసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని అన్నారు. మస్జిద్-ఏ-సుభాని కమిటీ చైర్మన్ మహ్మద్ యాకుబ్, వైస్‌చైర్మన్ మహ్మద్ మహబూబ్, ఉపాధ్యక్షుడు మహ్మద్ గౌస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ దస్తగిర్, సంయుక్త కార్యదర్శి మహ్మద్ యాసీన్, కోశాధికారి మహ్మద్ మఫీజ్, సంయుక్త కోశాధికారి మహ్మద్ ఆదిల్, బిజెపి నగర నేత ఎ.వినయకుమార్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, గడ్డమీది శ్రీనివాస్, హన్మంత్, వివిఎస్టీ.రాజు, శ్రీకాంత్, యాదగిరిగౌడ్, రెహ్మాన్, ఉమేష్, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా

**సిఈఓ మధుకర్ నాయక్**



కంటోన్మెంట్ ప్లేగ్రౌండ్‌లో సమ్మర్ క్రీడలను ప్రారంభిస్తున్న సిఈఓ మధుకర్ నాయక్, జంపనప్రతాప్, మర్రి లక్ష్మారెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి క్రీడా మైదానాలు, క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్రీడా మైదానంలో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుకర్ నాయక్ మాట్లాడుతూ బోయిన్‌పల్లి స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వాహణలో మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ సహకారంతో క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడా మైదానాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. వెటరన్ అంతర్జాతీయ క్రీడాకారుడు మర్రి లక్ష్మారెడ్డి, ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘుచరణ్, మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రభుకుమార్‌ల సహకారంతో 2003 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త సామల రాఘవరెడ్డి, నాయకులు నాగేశ్వర్ రావ్,ప్రసాద్,రావ్, దుర్గయ్య, జగదీశ్, సత్యనారాయణ, జయరాజ్, మునిరాజ్, స్టాన్‌లీ, కోచ్‌లు సుధీర్, సాయిబాబా, దాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంధంగూడలో రంజాన్ తోఫాను పంచిన కార్పోరేటర్



గంధంగూడలో ముస్లింలకు రంజాన్ తోఫాను పంపిణీ చేస్తున్న కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్

నార్సింగి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఒకటో వార్డు పరిధిలో ఉన్న గంధంగూడలో కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ ఆదివారం ముస్లింలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వమతాలు శాంతిని, సోదర భావాలను బోధిస్తాయన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలో ఉపవాస దీక్షలు చేసి, నిత్యం భగవంతుడిని తలుస్తుంటారన్నారు. అలాంటి వారికి రంజాన్‌తోఫాలు అందించి మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ అన్ని మతాల పండగలకు సమాన ప్రాధాన్యతను ఇస్తున్నారని, బోనాలు, మతుకమ్మ చీరలు, రంజాన్, క్రిస్మస్ తోపాలు పంపిణీ చేసి అందరి వాడినని చాటుకుంటున్నారన్నారు. ఎవరి మతాలను వారు ఆచరిస్తూనే పరమత సహనం కలిగి ఉండాలని, ఇతర మతాలను గౌరవించాలని అప్పుడే సోదర భావం పెరుగుతుందని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, బాబుమియ, మహ్మద్ ఫసియోద్దీన్, రషీద్, సలీం, శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షులు నాగేష్, లక్ష్మణ్, రాజు, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

**అధ్యక్షుడిగా నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.కృష్ణమూర్తి**

చిక్కడపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికైంది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి.నారాయణరెడ్డి, పి.కృష్ణమూర్తి, కోశాధికారి కె.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా మోత్కూరి నరహరి, జీటీ.గోపాల్‌రావు, ఎల్.రమణ, వై.వైకుంఠరావు, ఎస్.వీరన్న, ఎం.జనార్దన్‌రెడ్డి, ఎం.రంగయ్య, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ టి.సీతారామ్, ఎన్.సోమయ్య, ఎన్.బ్రహ్మచారి, ఎం.జనార్దన్‌రెడ్డి, ఎస్.వెంకటస్వామి, కె.నాగేశ్వరరావు, బి.స్వరాజ్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎల్.డి.ప్రసాద్, ఎస్.శశికాంత్, జి.జోగయ్, టిఎస్.రావు, ఎవి.శాస్త్రి, పి.బ్రహ్మయ్య, కె.రాధాకృష్ణ, జగదీశ్‌చంద్ర, సిహెచ్.సత్యనారాయణ, కె.వీరయ్య, సుదర్శన్, రామారావులు ఎన్నికైనారు. కార్యదర్శులు కె.రామ్మోహన్‌రావు, జి.అశోక్, జి.అంజయ్య, కె.పాండురంగారెడ్డి, డి.సురేశ్‌బాబు, విద్యాసాగర్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, బిజెఎం.రెడ్డి, ఎస్.లక్ష్మినారాయణ, ఎన్.వీరన్న, ఆడిట్ కమిటీ సభ్యులుగా మస్తాన్‌రావు, విద్యాసాగర్‌రెడ్డిలతో పాటు 62 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

నిజాంపేట్,ఏప్రిల్16 ప్రభాతవార్త:పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధి సప్తపది గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆదివారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను ఢీకొట్టే పార్టీ రాష్ట్రంలో లేదని, పార్టీ విజ యానికి కష్టపడి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్‌ను ఎదురించలేక ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షే మ పథకాలను విమర్శిస్తూ బీఆర్ఎస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో మనమందరం పార్టీ విజయానికి కలిసి కట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపా ల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు రంగరాయ ప్రసాద్, కొలన్ గోపాల్‌రెడ్డి, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, దూదిమెట్ల సోమేష్‌యాదవ్, జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బస్తీల్లో సమస్యలు పరిష్కరిస్తా

**కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్**

బేగంపేట ఏప్రిల్ 16, ప్రభా తవార్త : కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉం టానని, ప్రజల సమస్య లు పరిష్కరిస్తానని కంటోన్మెంట్ టీఆర్ఎస్ నాయకులు శ్రీగణేష్ ప్రజలకు భరోసా ఇచ్చారు. బస్తీ పాదయాత్రలో భాగంగా కంటో న్మెంట్ నియోజకవర్గం పరిధి లోని వార్డు 2 గన్‌బజార్‌లో బస్తీలో పర్యటించిన శ్రీగణేష్ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. బస్తీలో ప్రధానంగా ఉన్న సమస్యలపై ఆయన ఆరా తీసారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై బస్తీవాసులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు.స్థానికంగా ఉన్న నీటి ఇబ్బందుల కారణంగా బోర్ వేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేసారు. ఈ సమస్యలను తాను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసికెళ్లి వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి ఆయనహామీ ఇచ్చారు.




ఆరోగ్యశాఖమంత్రి టి.హారీష్‌రావును సన్మానిస్తున్న సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

## వైద్యరంగానికి ప్రాధాన్యత : మంత్రి హారీష్‌రావు

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ రా ష్ట్ర వైద్య,ఆరోగ్య,ఆర్థిక శాఖమంత్రి టి.హారీష్‌రావు అన్నారు. ఆదివారం రెడ్‌హిల్స్‌లోని క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించారు.ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వవిప్ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు,నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్ ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



పాదయాత్రలో కార్పొరేటర్ రాజ్‌మోహన్‌ను సన్మానిస్తున్న మహిళలు

అఫ్జల్‌గంజ్,ఏప్రిల్ 16ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి మజ్లీస్ పార్టీ చిత్త శుద్ధితో పనిచేస్తుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్ తెలిపారు.ఆదివారం పురానాపూల్ డివిజన్ పరిధిలోని పార్ధివాడ బస్తీలో పాదయాత్ర చేసి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీల్లో నెలకొన్న సమస్యలను దాదాపు 18 సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు శ్రీనివాస్,సుధాకర్ పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల సేవలకు గుర్తింపు బత్తుల కిరణ్‌కు దళిత రత్న పురస్కారం

చిక్కడపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబుజగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖ సంఘసేవకులు, గాంధీనగర్‌కు చెందిన బత్తుల కిరణ్‌కుమార్‌కు ఉత్సవ కమిటీ ద్వారా 'దళితరత్న' పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. దళిత రత్న పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ఆదివారం గాంధీనగర్‌లో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్‌తో కలిసి సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్ కుమార్, రెహ్మాన్, గడ్డమీది శ్రీనివాస్, నర్సింగరావు, నగేశ్, మోహన్, ముచ్చకుర్తి ప్రభాకర్, ముఠా నరేశ్, పున్న సత్యనారాయణ, జీవై.గిరి, ఎస్టీ.ప్రేమ్, హనుమంతు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు వివేక్ చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషమన్నారు.

## ముగిసిన పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడు జయంతోత్సవాలు




అమలాపురం కన్నారావుకు 'శోభానాయుడు స్మారక పురస్కారం' అందించిన సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: కూచిపూడి నాట్యకళకు పద్మశ్రీ డాక్టర్ శోభనాయుడు ఎంతో శోభనిచ్చారని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నాట్యశాఖ ఆచార్యులు డాక్టర్ జొన్నలగడ్డ అనూరాధ అన్నారు. కూచిపూడి నాట్యమంటే అందరికీ తెలిసిన పేరు శోభానాయుడు ఆ కళకే శోభ తెచ్చారన్నారు. విఖ్యాత కూచిపూడి నాట్యగురువు పద్మశ్రీ డాక్టర్ శోభానాయుడు రెండు రోజుల పాటు జయంత్యుత్సవ్ కార్యక్రమం ముగింపు సభ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె శిష్యబృందం సభ్యులు సుజాతామూర్తి, లావణ్య, ఉషా కిరణ్, భాస్కర్, పూర్ణ తదితరులు కలిసి ఉత్సవం జరిగింది. శోభానాయుడు శిష్యులు శివరంజనీ నాయుడు బృందం శివస్తుతి, విజయశాస్త్రి అన్నమయ్య కీర్తన, అనిత జతి స్వరంలను నయనమనోహరంగా నర్తించారు. ఆచార్య జొన్నలగడ్డ అనూరాధ ప్రముఖ గాయకుడు అమలాపురం కన్నారావుకు 'శోభానాయుడు స్మారక పురస్కారం' ప్రదానం చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నృత్యకళాకారులు భాగవతుల సేతూరామ్, సుమలత పాల్గొని ప్రసంగించారు.

## మోండా డివిజన్‌లో పర్యటించిన లాస్య నందిత

అడ్డగుట్ట,ఏప్రిల్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె లాస్య నందిత ఆదివారం మోండా డివిజన్‌లోని లోహియ నగర్, దొక్కలమ్మ దేవాలయం, శివాజీ నగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న మంజూరు చేసిన డ్రైనేజీ, మంచినీరు పైప్‌లైన్ నిర్మాణం పనులు వేగవంతంగా సాగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, బత్తుల నారాయణ, నిత్యానంద్, సురేశ్, నాగినేని సరిత, భవానీ పాల్గొన్నారు.

## 400 మంది ముస్లింలకు రంజాన్ కానుకులు పంపిణీ



నిరుపేద ముస్లింలకు బియ్యం, నిత్యావసరలను పంపిణి చేస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త: రంజాన్ పండుగను పురస్కరించుకుని గోల్నాక డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో ముస్తాఫ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 400 మంది నిరుపేద ముస్లింలకు ఆదివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ బియ్యం, నిత్యావసర వస్తువులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రంజాన్ పండువను జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ రంజాన్ కానుకలను పంపిణి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సమీ డాక్టర్ శ్రీనివాస్, మోహిన్, శంకర్, ప్రభాకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అభినందనకు సభకు విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డికి ఆహ్వానం

బేగంబజార్,ఏప్రిల్ 16ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి, సిఎం కెసిఆర్ ప్రత్యేకంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును నామకరణం చేసినందుకుగాను ఈనెల 21వ తేదిన బాబు జగ్జీవన్‌రాం ఏడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో అభినందన సభను నిర్వహిస్తున్నట్లు సొసైటి అధ్యక్షులు కొమ్ముల నరేందర్ తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ విద్యాశాఖ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందచేశారు. ఈ సభను రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరికలు

జవహర్ నగర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ వి ప్రసాద్ తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు తమ పార్టీలో చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, కాప్రా మండల కార్యదర్శి రుద్ర వెల్లి బబ్లు చారి, జవహర్ నగర్ ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగళంపల్లి తిరుపతి, కలిశెట్టి రాజు, షేక్ ఆరిఫ్, బోన్సాని నవీన్, కోడూరి శ్రవణ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్‌లోని ఆహార పదార్థాల తయారీ పరిశ్రమలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : కాటేదాన్‌లో ఆహార పదార్థాల తయారీ పరిశ్రమలపై శనివారం ఫుడ్ సేఫ్టీ ఆథారిటీ అధికారులు,రాజేంద్రనగర్ జోన్ పోలీసులు కలిసి ఆరు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు.విష పూరితమైన కెమికల్స్‌ను ఉపయోగించి అల్లం వెల్లుల్లి వంటి పేస్టులను నిల్వ ఉంచటాన్ని అధికారులు గుర్తించారు.17 కంపెనీలకు నోటీ సులు అందజేశారు. అన్ని కంపెనీలు నుంచి ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌లకు పంపించి అవి ప్రజల ప్రాణాలకు హాని కలిగించేవిగా ఉందని తేలితే క్రిమినల్ కేసులునమోదు చేస్తామని అధికారులు తెలిపారు.ఈ దాడులలో యాదాద్రి జోన్ అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారి వి.జ్యోతిర్మయి, కంట్రోలర్ ఆఫ్ సేఫ్టీ డిసిగ్నేటెడ్ అధికారి సంగారెడ్డి ధర్మేంద్ర పాల,కామారెడ్డి ఫుడ్ సేఫ్టీ అధికారి సునీత, యాదాద్రి భవనగిరి ఫుడ్ సేఫ్టీ ఆధికారి స్వాతి,సిరిసిల్ల ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష,మహామూబ్‌నగర్ ఫుడ్ సేఫ్టీ అధికారి మనోజ్,జిహెచ్‌ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు సిరాజ్, దైవంత్, శృతి,రాజేంద్రనగర్ డిసిపి ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, మైలార్‌దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐ పి.మధుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా అల్లం వెల్లుల్లి, బేకరీ ప్రొడక్ట్స్ తయారు చేసే పరిశ్రమలు, కుర్కురే వంటి పరిశ్రమలకు నోటీసులు ఇచ్చామని సంబంధిత అధికారులు వెల్లడించారు.

## ఘనంగా పి.వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం



బంగారు పతకాలను అందుకుంటున్న జక్కిడి ప్రణతి

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : పి.వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవం ఆదివారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగింది.మానవులు మరియు జంతువుల ఆరోగ్యం పరా్యవరణంతో ఒక దానితో ఒకటి అనుసంధానించబడిందని ఈ వన్ హెల్త్ కాన్సెప్ట్‌ని అభివృద్ధి చేయటంలో పశు వైద్యుల కీలక పాత్ర పోషించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, పి.వి.నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డాక్టర్. తమిళి సై సౌందర్ రాజన్ పిలుపు నిచ్చారు.పి.వి.నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవంలో గవర్నర్ పర్చువల్ పద్ధతిలో పాల్గొని ప్రసంగించారు.స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజస్థాన్ యూనివర్శిటి ఆఫ్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ ఉప కులపతి ప్రొఫెసర్ సతీష్ కుమార్ గార్గ్ మాట్లాడుతూ విద్యార్థులు పాడి పశువుల రంగంలో అంకుర సంస్థలు మొదలు పెట్టడం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవచ్చునని తెలిపారు.పశు వైద్య విశ్వ విద్యాయలం ఉప కులపతి డాక్టర్.వి.రవీందర్‌రెడ్డి పశు వైద్య విశ్వ విదా్యలయం ప్రగతిని వివరించారు.కాగా విశ్వ విద్యాలయంలో వివిధ రంగాలలో అద్భుత ప్రతిభ కనపరిచిన ముగ్గురు అధ్యాపకులు, విద్యార్థినులకు బంగారు పతకాలను అందజేశారు. విశ్వవిద్యాలయానికి చెందిన 239 మంది విద్యార్థులకు స్నాతకోత్సవంలో పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్.విరోజిరావు, పాలక మండలి, అకాడమిక్ కౌన్సిల్ సభ్యులతో పాటు అధ్యాఫకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతల నుండి సేకరించిన నిధుల్లో దుర్వినియోగం జరిగింది



కబీర్‌నగర్‌లో హనుమాన్ దేవాలయంలో సమావేశంలో పాల్గొన్న ఆలయ మాజీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : హనుమాన్ ఆలయం పునర్నిర్మాణం కోసం దాతల నుండి సేకరించిన నిధులు దుర్వినియోగం జరిగిందని కబీర్‌నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు కె.గోపాల్‌రెడ్డి ఆరోపించారు. ఈసందర్భంగా ఆదివారం కబీర్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో స్థానిక ప్రజలతో పాటు భక్తులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతీనగర్ పరిదిలోని కబీర్‌నగర్‌లో హనుమాన్ దేవాలయం దాదాపు ఆరు దశాబ్దాల చరిత్ర గల చరిత్రతో ఎంతో మహిమ గల ఆలయం అన్నారు. మొదట్లో 50గజాలతో ఉన్న ఆలయం తాను అధ్యక్షుడిగా ఉన్నపుడు మరో 80గజాల స్థలాన్ని కొనుగోలు చేసి ఆలయానికి అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పక్కనే ఆనుకుని పోచమ్మ దేవాలయాన్ని దాదాపు 300గజాల స్థలంలో ఎంతో పవిత్రంగా నిర్మించామని తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాల క్రితం మోతీనగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఆలయాన్ని పునర్ నిర్మిస్తానని స్థానిక బస్తీ వాసులను నమ్మించి ఆలయ నిర్మాణం పేరుతో అత్యధికంగా నిధులను దాతల నుండి సదర్‌వ్యక్తి సేకరించినట్లు ఆరోపించారు. తమ వద్ద అన్ని రకాల ఆధారాలు ఉన్నాయని దాదాపు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఆలయ నిర్మాణం పూర్తికాక పోవడంతో దాతల నిధులు తప్పదారి పడుతున్నాయని అనుమానం వచ్చి అందుకు సంబంధించిన పూర్తి వివరాలను బహిర్గతం చేయాలని నిలదీయడంతో సరియైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారన్నారు. దీనితో విషయమై స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావుకు, దేవధాయ, ధర్మదాయ శాఖకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశామని తెలిపారు. ఇప్పటికైనా ఆలయ నిర్మాణం కోసం సేకరించిన నిధుల వివరాలను చిత్తశుద్ధితో వెల్లడించి భక్తుల మనోభావాలను కాపాడాలని గోపాల్‌రెడ్డి డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో శ్యామల, చిన్నరమేష్, నర్సింగ రావు, ప్రభు, దూడల రవిగౌడ్, గంట శ్రీనివాస్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం మరువలేనిది

**బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి**

**సర్కారు బడిలో తరగతి గదులు నిర్మిస్తున్న చారిట్రబుల్ ట్రస్టు**



హైదర్షాకోట్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న బండ్లగూడ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి

నార్సింగి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : నిరుపేదల బిడ్డలు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో తమ సొంత నిధులతో తరగతి గదులను నిర్మించేందుకు దాతలు రావడం అభినందనీయమని, వారి సహకారం మరువలేమని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హైదర్షాకోట్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి దాతలతో కలిసి రాజేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున సర్కారు బడులను ఆధునీకరించేందుకు ఎంతగానో శ్రమిస్తుందని, దానికి తోడుగా దాతలు, సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డ వాళ్లు, చారిటేబుల్ ట్రస్టులు ముందుకు వచ్చి చేయూతనివ్వడం శుభ పరిణామమన్నారు. మా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైతం దాతల సహకారంతో తరగతులు నిర్మాణం పూర్తి చేసుకున్నామని, ఇప్పుడు మళ్లీ ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ సంస్థ, రౌండ్ టేబుల్ సంస్థ నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని వివరించారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత, సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందించబడుతుందని, ఫలితంగా పదో తరగతిలో సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులు కార్పోరేట్ విద్యాలయాలకు ధీటుగా మార్కులు సాధిస్తున్నారన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ సంస్థ ప్రతినిధులు నిర్మల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్నాంబ, అనిత, రాజేశ్వరి, అనురాధ, స్రవంతి, పుర ప్రముఖులు మల్లారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ డివిజన్ ఏర్పాటు చేయాలి



కమ్యూనికేషన్ సహాయమంత్రికి వినతిపత్రం అందచేస్తున్న పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు

ధర్నాచౌక్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని నూతన జిల్లాలకు అనుగుణంగా పోస్టల్ డివిజన్ ఏర్పాటుచేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘమైన భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ కార్యదర్శి పి.లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ వచ్చిన కేంద్ర కమ్యూనికేషన్‌శాఖ సహాయ మంత్రి దేవుసిన్ చౌహాన్‌ను భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోస్టల్ శాఖలో నెలకొని ఉన్న సమస్యలను మంత్రికి విన్నవించామని తెలి పారు. పోస్ట్ మాన్ డెలివరీ ఉద్యోగులకు మొబైల్‌ఫోన్ ఎలవెన్స్‌లు పదివేల రూపాయలు ఇవ్వాలని, పోస్టల్ అకౌంట్స్‌ను వికేంద్రీకరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఢిల్లీ వెళ్లిన వెంటనే త్వరితగతిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో బీఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్ అల్లూరి, గ్రూప్ సి యూనియన్ అధ్యక్షులు వెంకటేష్, డిప్యూటి కార్యదర్శి వెంకట్‌రెడ్డి, పోస్ట్‌మాన్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, అంజన్‌కుమార్, ఇతర నాయకులు తిరుపతి వెంకట్, రమేష్, శ్రీనివాసరావు, యాదగిరి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిది

**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా**

జవహర్‌నగర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ సంతోష్‌నగర్‌లో నివసించే ఆర్.పద్మ అనారోగ్యం కారణంగా అత్యవసర చికిత్సకు వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుండి 48,500 రూపాయలు మంజూరయ్యాయి. ఈ చెక్కును ఆదివారం డిప్యూటీ మేయర్ తన కార్యాలయంలో బాధితురాలు బంధువు కు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రబుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ప్రబుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తూ అండగా నిలుస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో రంగ శ్రీమన్నారాయణ ,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం పట్ల కృతజ్ఞతలు

యాచారం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

యాచారం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయడం పట్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష,పిఎసిఎస్ చైర్మన్ తోటి రాజేందర్‌రెడ్డిలు ఆదివారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ తిరుగులేని శక్తిగా మారిందన్నారు. టిఆర్ఎస్ అంటే క్రమశిక్షణ, సమన్వయం, సమిష్టిగా నాయకుల, కార్యకర్తల క్రియాశీల కార్యనిర్వాహణతో అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. మండలంలో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న ఇతర పార్టీల నాయకులకు ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి పలు అంశాలపై స్పష్టత ఇచ్చారని పేర్కొన్నారు. బఫర్ జోన్ ప్రసక్తే లేదన్నారు. బొక్కల కంపెనీ మూసివేయించిన విషయాన్ని గుర్తు చేశారు. యాచారంలో మైనింగ్ అనుమతులను అడ్డుకున్న విషయం తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

## శ్రీగంగమ్మ తల్లి కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి



శ్రీగంగమ్మ,శ్రీకట్టమైసమ్మ అమ్మవార్లను దర్శించుకున్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు

శామీర్‌పేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

లక్ష్మాపూర్ గ్రామంలో శ్రీగంగమ్మ తల్లి కల్యాణోత్స వ కార్యక్రమంలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఆదివారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్‌లో జరిగిన శ్రీగంగమ్మ కల్యాణోత్స వ కార్యక్రమంలో పాల్గొని శ్రీగంగమ్మ తల్లిని మంత్రి మల్లారెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అదే విధంగ శ్రీకట్ట మైసమ్మ తల్లి అమ్మవారి వార్షికోత్సవం సందర్బంగ కట్టమైసమ్మ అమ్మవారిని మంత్రి దర్శించుకుని పూజలు చేశారు. వర్షాలు కురవాలని, పంటలు భాగా పండాలని కోరుకుంటున్నట్లు మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్బంగ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీగంగమ్మ తల్లిని, శ్రీకట్టమైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఉపసర్పంచు వైద్యనాథ్, ఎంపిటిసి పి.నాగరాజు, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జి.గోపాల్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు జి.శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచు నర్సింలు, మండల బిఆర్ఎస్ నాయకులు జి.మల్లేశ్‌గౌడ్, వి.మురళీగౌడ్, ఎన్.విష్ణుగౌడ్, అనిల్‌రెడ్డి, చిత్తగౌడ్, పలువురు గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కళలకు ప్రోత్సహం అందించడం హర్షణీయం

-నరహరి వశిష్ట జ్ఞాపకార్దం కళాకారులకు సన్మానం

-శ్రీకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొడంగల్,ఏప్రిల్ 16ప్రభాతవార్త

తండ్రి చనిపోయినా వారి అభిరుచులు,అలోచనలను,ఆశయాల కోసం తపన పడేవారు చాలా అరుదు,అలాంటి అరుదైన కుటుంబాల్లో కొడంగల్ పట్టణానికి చెందిన నరహరి వశిష్ట కుమారులు.పట్టణానికి చెందిన కీర్తిశేషులు నరహరి వశిష్ట వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు, కళాభిమాని,శారదా లలితా కళానికేతన్ అధ్యక్షులుగా, భజనలు,జానపద కళలు అంటే వారికి నర నరాల్లో అభిమానం ఉండేది.నరహరి వశిష్ట రెండవ వర్ధంతి సందర్బ ంగా తన తండ్రి అభిరుచులను అమలు చేస్తు వారి ఆత్మకు శాంతి చేకూరాలనే అలోచించారు కుమారులు.ఇందుకుగాను శనివారం రాత్రి పట్టణంలోని శ్రీకేశవస్వామి లయంలో పట్టనానికి చెందిన ఆలయాల భజన మండలి సభ్యులు,రేగడిమైలారం,కర్నాటకలోని విఠలాపూర్ తదితర గ్రామాల ఆలయాల అద్యాత్మిక,భజన మండలిల 70మందికి పైగా సభ్యులకు దివంగత నరహరి వశిష్ట కుమారులు శ్రీహరి వశిష్ట,మురహరి వశిష్ట,ఎన్ఆర్ఐ హరిప్రసాద్ వారి కుటుంబ సభ్యులు అభిలాష్,భవాని కృష్ణలు శాలువాలతో కళాకారులను సన్మానించారు.అంతకుముందు ఆలయంలో అర్చకులు అక్కి శ్రీనివాసమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భజన మండలి భక్తులు భక్తి గేయాలు అలపించారు.కార్యక్రమంలో పటేల్ రాంరెడ్డి,కోట్రికె లక్ష్మీనారాయణ గుప్త,దామోదర్‌రెడ్డి,పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, కట్కం వెంకటేష్,నగేష్,డాక్టర్ నాగిరెడ్డి, వెంకటేష్,విశ్రాంత జీహెచ్ఎం శీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో ఆడబిడ్డనుకన్న తల్లికి కానుక

ఘురాసంగం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: ఆడపిల్లను కన్న తల్లికి సర్పంచ్ చిరుకానుక అందిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.ఆడపిల్లను కంటే అన్నికష్టాలే అన్న ఆలోచనల నుంచి ప్రతి కుటుంబం బయటకు రావాలన్న లక్ష్యంతో సర్పంచ్ పథకాన్ని గ్రామంలో అమలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని మేదపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన పరమేశ్వర్ పాటిల్ తన హయాంలో గ్రామంలో మంచి జరగాలన్న లక్ష్యంతో గ్రామానికి చెందిన మహిళలు (కులమతాలకు అతీతంగా అందరు) ఆడ బిడ్డకు జన్మనిస్తే తన వంతుగా ఆ పాపకు 1111 రూపాయలు, ఆడబిడ్డలను కన్న తల్లిదండ్రులకు ఒక కిలో మిఠాయి అందిస్తానని హామి చేసి అమలు చేస్తున్నారు. అయితే గ్రామానికి చెందిన ఆడపడుచు బోయిన రాణెమ్మ ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆస్పత్రికి చేరుకుని తన హామిలో భాగంగా 1111 రూపాయలను, కిలో మిఠాయిని అందించి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు అందచేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు గఫార్‌సాబ్, కిష్టయ్య, రేషన్, ఎగ్బాల్, సుధాకర్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన మంత్రి హరీష్‌రావు

వర్గల్,ఏప్రిల్ 16 ప్రభాతవార్త

హైదరాబాద్ నుండి సుమారు వంద కిలోమీటర్ల వరకు అభివృద్ధి జరిగిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరాష్‌రావు అన్నారు. అదివారం మండల పనిధిలోని గౌరారం రాజీవ్ రహదారిపై మీనాక్షీ ట్రైన్ రెస్టారెంటు, రాజరాజేశ్వరి చేనేత పోచంపల్లి వస్త్రాలయంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలకు, పర్యాటకులకు అందుబాటులో నూతన హంగులు, సకల సౌకర్యాలతో ఇలాంటి రెస్టారెంట్లు ఏర్పాటు చేయడం ఆభినందనీయమన్నారు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, రాష్ట్ర అటవి అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ చైర్మన్ రాజామౌళి, వంటిమామిడి ఏఎంసీ చైర్మన్ జహంగీర్, జడ్పీటీసీ బాలు యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యేతో కలిసి రండి

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తాం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మొయినాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : స్థానికంగా అభివృద్ధిపనులు, కావాలంటే ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి వస్తే, నిధులు మంజూరుచేస్తామని, తెలంగాణ మొదటి పంచాయితీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు,బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణాలను విరివిగా చేపట్టి, ప్రజలకు విశాలమైన రోడ్లను వేస్తుందన్నారు, నూతన రోడ్ల నిర్మాణాలతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భూమి విలువలు అమాంతరంగా పెరిగాయన్నారు, శనివారం రంగారెడ్డిజిల్లా, మొయినాబాద్ మండలంలోని పలుగ్రామాల్లో అభివృపనులకు శంకుస్థాపన కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా హజరయ్యారు, చేవెళ్ల ఎంపీ, గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలలే యాదయ్య, జెడ్పిచైర్మెన్ అనిత, తధితరులు పాల్గోని మంత్రితో పాటు పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో పాల్గోన్నారు, మండలంలోని అజీజ్‌నగర్ గ్రామం నుంచి నాగిరెడ్డిగూడ మీదుగా బాకారం వరకు 13 కోట్లతో బీటి రోడ్డు, నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, అదేవిధంగా చిన్నమంగళారం గ్రామం గోపూలారం గ్రామాల మధ్య ఉన్న ఈ మూసి వాగుపై వంతెన నిర్మాణానానికి ఐదు కోట్లతో శంకుస్థాపనవేశారు, నక్కల పల్లి హైతాబాద్ గ్రామాలకు మధ్య ఈసీ వాగు పై వంతెన నిర్మాణం కోసం ఐదు కోట్లతో, శంకుస్థాపన మంత్రి, చేతులమీదుగా శంకుస్థాపన వేశారు, ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను పలు అభివృద్దిపనులను అడగగానే సంతోషంతో మా నియోజకవర్గానికి వచ్చి అభివృద్దిలో బాగస్వాములు అయినందుకు ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు, ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల అసెంబ్లి హైద్రాబాద్‌కు అనుకోని ఉండడంతో అభివృద్దిపనులు ఎంతో అవసరమున్నాయని మంత్రి దృష్టికి వెళ్లగానే వెంటనే స్పందించి, నియోజకవర్గ అభివృద్దికి ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, ఈ సందర్బంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అభివృద్దికోసం పనిచేస్తుందని, గత పాలకులు ప్రజలకు అవసరైన పనులను చేయకుండా ప్రజా దనాన్ని దుర్వినియోగం చేశారని, కాని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందంజలో ఉందన్నారు, బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు, వంతెన నిర్మానాలను చేపట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా భూముల విలువ పెరిగిందన్నారు, బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మొయినాబాద్‌లో భూముల విలువ అమాంతరంగా



మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ రంజిత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజి ఎమ్మెల్యే రత్నం, తధితర నాయకులు

పెరిగిందన్నారు, స్థానికులకు అభివృద్ధి కావాలంటే, ప్రజా ప్రతినిధులు, నాయకులు స్థానిక ఎమ్మెల్యేతో కలిసివస్తే నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు, దేశంలో ఏక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమ పథకాలను తీసుకోచ్చిందని, ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకోచ్చిన సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుకసంతోషాలతో ఉన్నారన్నారు, రైతు బంధు, రైతు భీమ, కళ్యాణలక్ష్మి, ఆసరా ఫించెన్‌లు, సీఎం రిలీఫ్‌ఫండ్ లాంటి అద్భుతమైన పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోచ్చిందన్నారు, పలుగ్రామాలను సందర్శించి పలువురితో బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు వస్తున్నాయ అని అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే రత్నం, జెడ్పిటీసీ కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, మాజి జెడ్పిటీసీ కోంపల్లి అనంతరెడ్డి, తహశీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడివో సంధ్య, పిఆర్‌డి ఈ విజయ్ కుమార్, అజీజ్‌నగర్ గ్రామ సర్పంచ్ సంధ్య, ఎంపీటీసీ సుజాత, చిన్నమంగళారం సర్పంచ్ జి, సుకన్య, ఎంపీటీసి బట్టుమల్లేష్, నక్కల పల్లి సర్పంచ్ స్వప్న ఎంపీటీసీ రవీందర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యాక్షుడు గునుగుర్తి జేవంత్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కోట్ల నర్రోత్తం రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు మంజూల రవియాదవ్, మోత్కూపల్లి సర్పంచ్ రత్నం, టీఆర్ఎస్ మండల యువనాయకులు, పూసల పరమేష్, మోత్కూపల్లి, కిరణ్, సునీల్ తధితరులు పాల్గోన్నారు,

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం అదుర్స్

కొడంగల్,ఏప్రిల్ 16ప్రభాతవార్త

కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం అదుర్స్ అనిపించింది.బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి అద్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి,మహబుబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు సీఎం కేసీఆర్ గత 9 ఏళ్ళుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోను అమలు కావడం లేదన్నారు.ఓ పక్క అభివృద్ధి,మరో పక్క సంక్షేమ పథకాలను అమలు చేస్తు దేశంలోనే తెలంగాణా రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.గతంలో గ్రామాల్లో రోడ్లు,విద్యుత్, తాగునీటి సమస్యతో ప్రజలు సతమతమైయ్యేదని,అలాంటిది ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గ్రామాల్లో రోడ్లు,మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిండం జరుగుతుందన్నారు.అంతేగాక రైతాంగానికి ఉచితంగా 24 గంటల కరెంట్, రైతుబంధు,రైతుభీమా పథకాలతో రైతులకు అండగా నిలిచిందన్నారు.మరోపక్క షాదీముబారక్,కళ్యాణలక్ష్మీ,ఆసరా పింఛన్‌లు అందిస్తు పేద ప్రజలను అదుకోవడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణాలో అనేక సంక్షేమ పథకాలను అందిస్తుండడంతో ఓర్వలేని ప్రతిపక్ష కాంగ్రెస్,బీజేపీ పార్టీలు ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు.అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీ గతంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్ర ఓ బూటకమన్న ఎమ్మెల్యే తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ఉనికి కోల్పోయిందని,ఆ పార్టీకి రానున్న ఎన్నికల్లో 15 సీట్లు వస్తే అదే గొప్ప అన్నారు.ఓ పక్క సీఎం నేనే అవుతా అంటూ రేవంత్‌రెడ్డి పగటి కలలు కంటున్నాడని,కాంగ్రెస్ పార్టీలో ఉత్తంకుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భట్టి విక్రమార్క లాంటి నాయకుల్లోనే సమన్వయం లేదన్నారు.గత 4 సంవత్సరాలుగా కొడంగల్ వైపు చూడని రేవంత్‌రెడ్డి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వస్తాడని ఎద్దేవా చేశారు.కేవలం టీవీల్లో,పేపర్లలో ఫోజులిస్తు ప్రజలను మభ్యపెట్టేందుకు పనికి వస్తాడని ఆరోపించారు.తనకు కార్యకర్తలే బలం బలగమని ఎమ్మెల్యేగా 4 ఏళ్ళ కాలంలో ప్రజల మధ్యనే ఉంటూ గ్రామాల్లో రోడ్లు,తాగునీరు,విద్యుత్,ప్రజా సమస్యలకే అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు.అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన తాను కావాలో అభివృద్దిని పట్టించుకోని రేవంత్‌రెడ్డి కావాలో ఆలోచించుకోవాలన్నారు. రానున్న నెలల్లో అసంపూర్తిగా మిగిలిన అభివృద్ది పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.సమావేశంలో మహబుబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కాంగ్రెస్,బీజేపీ పార్టీలే అడ్డంకిగా మారాయని ద్వజమెత్తారు.అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి అనేక పథకాలను అమలు చేస్తున్నారని,అందులో భాగంగా దళితుల ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచేందుకు దళిత బంధు పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని,ప్రతిపక్ష పార్టీల మాటలు ప్రజలు నమ్మవద్దని చెప్పారు.అంతకుముందు గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రజా సమస్యలపై ప్రజలచే వినతిపత్రాలను ఎమ్మెల్యే స్వీకరించారు.సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు నర్సిములు ముదిరాజ్,మాజీ జడ్పీటీసీ క్రిష్ణ,వెంకటయ్యగౌడ్, సిద్దిలింగప్ప,ఎంట్ల మల్లయ్య,గోడల రాంరెడ్డి,సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, వెంకట్‌రెడ్డి,గోవిందు,గుండప్ప,టీ.అనిత,సాయిలులతో పాటు నాదిరి నర్సిములు,ఖాసీం,రఘు,బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తస్మాత్... జాగ్రత్త..

- టీపీసీసీ రాష్ట్రష ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త) : రాజకీయ ఓనమాలు నేర్చుకున్న నాయకులు కన్న తల్లిలాంటి పార్టీని మోసం చేసి స్వార్థ రాజకీయాలతో ఇతర పార్టీలకు పోతున్నారని, అలాంటి దగుల్బాజీలను ఆ భగవంతుడు కూడ క్షేమించడు అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో ఆ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ సుదర్శన్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్బంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొంత మంది స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిని ఎవరు నమ్మి మోసపోవద్దని ఆయన కార్యకర్తలకు వివరించారు. నియోజకవర్గంలో దగుల్బాజీ వ్యవహారాలు చాలా జరుగుతున్నాయని, ఇలాంటి సమయంలోనే మనమంతా జాగ్రత్తగా ఉండాలని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమని ఆయన వివరించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.

## మెడిసిన్, నర్సింగ్ విద్యార్థులకు ఆర్థిక సహాయం

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త : సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఎన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి సౌమ్య నల్గొండ జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడిసిన్ చదువుతుంది. హాస్టల్ మెస్ కాలేజీ ఇతర ఖర్చుకు ప్రతి సంవత్సరం 50 వేల ఖర్చు అవుతుంది తండ్రి చనిపోవడం చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థికి మంత్రి హరీష్‌రావు అండగా నిలిచి రూ.50 వేల ఆర్థికసహాయం అదివారం క్యాంపు కార్యాలయంలో అందించారు. అలాగే నారాయణరావు పేట మండలం గుర్రాలగొంది గ్రామానికి చెందిన బెజగం మనిష ఇటీవలే తల్లిదండ్రులను కోల్పోయింది. మనిషి నర్సింగ్ ఖర్చుల నిమిత్తం రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్బంగా మంత్రి సహాయంకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థులను అదుకోవడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. అమెరికాలో ఉంటున్న మంత్రి హరీష్‌రావు స్నేహితుడు కిరణ్ సహకారంతో మెడిసిన్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజనేయులు, ఎంపిటిసి హరీష్, నాయకులు ప్రశాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ కనకయ్య, బాబు తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఘట్‌కేసర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ సామాజిక కార్యకర్త-విద్యావేత్త స్నేహలత అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రొటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం గ్రీన్‌ఆరాఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. పారిశ్రామికీకరణతో పెరుగుతున్న కాలుష్యం కారణంగా గ్లోబల్ వార్మింగ్ పెరిగి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తోందని పర్యావరణ పరిరక్షణపై అందరికి అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు. రొటర్‌డ్యామ్ స్కూల్‌లో జరిగిన గ్రీన్‌ఆరా ఫెస్ట్‌కు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు నిర్వహించిన పలు ప్రదర్శనలను తిలకించి మాట్లాడారు. గ్రీన్‌ఆరాఫెస్ట్‌లో ఆహారం, ఔషధం, అందం, ప్రాణశక్తిని అందించే చెట్ల ప్రాధాన్యతను విద్యార్థులు ప్రదర్శన ద్వారా తెలియజేశారు. పర్యావరణానికి పెనుసవాల్‌గా మారిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని అవగాహన కల్పించారు. ఆహార వృథా, రైతుల సమస్యలు, ప్లాస్టిక్ నిర్మూలన, పర్యావరణ కాలుష్యం తదితర అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. స్కూల్ డైరెక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపాల్ రూపారెడ్డిలు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కార్యక్రమం నిర్వహించి విరాళాలను అనాథాశ్రమానికి అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆటలలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల ఫుడ్ స్టాల్స్‌లో ఆహారాన్ని ఆస్వాదించడంతో పాటు విద్యార్థులకు గ్రామీణ జీవితాని ్న పరిచయం చేయడానికి ఏర్పాటు చేసిన గ్రామీణ ఫోటో స్టేడియంలో ఫోటోలు దిగుతూ ఆనందాన్ని పంచుకున్నారు.

## అక్కుప్రెషర్ చికిత్సను సద్వినియోగం చేసుకోవాలి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: నేటి ఆధునిక ఉరుకులు, పరుగుల జీవనంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యం కాపాడుకోవడానికి శ్రద్ధ చూపాలని ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మేడ్చల్‌బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద ఆదివారం నేచురోపతి థెరప్పీ ఆక్యుప్రెషర్, మ్యాగ్నెటిక్, సుజోక్ చికిత్స వైద్య శిభిరాన్ని వారు ప్రారంభించారు. డాక్టర్ రాంమనోహర్ లోహియా ఆరోగ్య జీవన్ సంస్థాన్ సౌజన్యంతో ఇక్కడ శిభారాన్ని ఏర్పాటు చేశారు. ఏలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ లేని ఆక్యుప్రెషర్ విధానంతో అనేక రకాల రోగాలకు పరిష్కారం లభిస్తుందన్నారు. డాక్టర్ వైష్విక్, సిబ్బంది పరీక్షలు చేసి పలు రకాల ఆక్యుప్రెషర్ పరికరాలతో చికిత్సలు చేయించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు వేముల మమతాగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, పంచాయతీ కోఆప్షన్ సభ్యులు నానావత్ సురేశ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు వేముల లక్ష్మయ్యగౌడ్, మెట్టు రమేశ్, నాయకులు వేముల రాజుగౌడ్, నానావత్ శివాజీనాయక్, గడ్డం శ్రీను, బర్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బలగం మూవీతో భావోద్వేగం

ఆమనగల్లు, ఏప్రిల్16, ప్రభాతవార్త: కుటుంబ నేపథ్యం, రక్తసంబంధాలతో ముడిపడిన కథాంశంతో తెరకెక్కిన బలగం చిత్రం ప్రదర్శన ఆమనగల్లులో అనేక మందిని భావోద్వేగానికి గురి చేసింది. కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ తన 15వ వార్డులోని ఉదయ్‌నగర్ కాలనీలో శనివారం రాత్రి ఉచితంగా బలగం చిత్రం ప్రత్యేకంగా ప్రదర్శించారు. ప్రదర్శనకు వందలాది మంది తరలిరాగా వారు ఎక్కడా ఇబ్బందులు పడకుండా లక్ష్మణ్ పలు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. శివాలయం కాలనీ, ఉదయ్‌నగర్ కాలనీ ప్రధాన రహదారి జనంతో నిండిపోయింది. రాత్రి 8గంటలకు మొదలైన బలగం చిత్రం అందరిని భావోద్వేగంతో కలిచివేసేలా చేసింది. చిత్రంలోని అనేక సన్నివేశాలు వృద్ధులు, మహిళలను కంటతడి పెట్టేలా చేసింది. తమ రక్తసంబంధికులు, కుటుంభీకులను తలచుకుని భావోద్వేగానికి గురైనట్లు పలువురులు చర్చించుకోవడం కనిపించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా మూవీ ప్రదర్శించారు. కాగా కుటుంబ నేపథ్యంలో ఉన్న బలగం సినిమాను చూసేందుకు ఏర్పాట్లు చేసిన కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్‌ను పలువురులు ప్రత్యేకంగా అభినందించగా, ముక్కెరి వెంకటేశ్, ముక్కెరి ప్రవీణ్, ముక్కెరి వెంకటేశ్ ఫోటోగ్రాఫర్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కోట్ల వెంకటేశ్, అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధి హఫీజ్, బండమీది మహేశ్‌లు లక్ష్మణ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.

## అంబేద్కర్ సిద్దాంతాలను పాటించాలి: సీఐ

ఘట్‌కేసర్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త: అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం అవసరమని అబ్కారీ, మద్యనిషేధశాఖ ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మల్లయ్య అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 105వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐ మల్లయ్య విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేశారు. ఎక్సైజ్ సీఐ మల్లయ్య మాట్లాడుతూ రాజ్యాంగం, రిజర్వేషన్లతో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా సబండ వర్గాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానంపై ప్రజలను చైతన్య పరిచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మనిషిని మహోన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని జ్యోతిరావుపూలే మాటలను సచిన్ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధానకార్యదర్శి ఇరిటం శ్రీనివాస్, తోక బాలయ్య, ఆనంద్, వెంకటేశ్వరరావు, మహిపాల్, అంజయ్య, వెంకటేశ్, రాజు, భాస్కర్, సత్యం, మైసయ్య, అఖిల్, అబ్దుల్‌రఫీ, సురేశ్, ఉపేందర్, విష్ణు, భరత్, నితిన్, ఉదయ్, కేతన్ తదితరులు పాల్గొన్నారు.

### కార్టూన్ నెట్‌వర్క్‌లో డ్రాగన్‌బాల్ జెడ్‌కాయ్

సూపర్ సయాన్ అభిమానుల నిరీక్షణ ముగిసింది. టాయ్‌యూని మేషన్ నిర్మించిన డ్రాగన్ ఫ్రాంచైజ్ సిరీస్ డ్రాగన్ బాల్ జెడ్ కాయ్‌ను తొలిసారిగా హిందీ,తమిళం, తెలుగు కన్నడ మలయాళ భాషల్లో ప్రసారం చేసేందుకు కార్టూన్ నెట్‌వర్క్ సిద్ధమైంది. ఏప్రిల్ 16 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ప్రతి ఆదివారం సూపర్ సండే ఉంటుందని గ్రహాంతరవాసుల నుంచి గోకు భూమిని కాపాడుతున్నప్పుడు అభిమానులు సాహసోపేత థ్రిల్స్‌ను వీక్షిస్తారని తెలిపారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మైనంపల్లి హనుమంతరావు

## మృతుడి కటుంబానికి ఎమ్మెల్యే మైనంపల్లి పరామర్శ

మెదక్ రూరల్,, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

మెదక్ మండలం రాలిమడుగు గ్రామానికి చెందిన మెదక్ డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి తండ్రి సిడిసి డైరెక్టర్ మాజీ సిద్ధరాంరెడ్డి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రాయల మడుగు గ్రామానికి వచ్చి సిద్ధి రాంరెడ్డి మృతిపై సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వెంట ఎంఎస్ఎస్‌వో బసు విశ్వరాజ్ తదితరులు ఉన్నారు.

## ఆర్ఎంపీలు హద్దులు దాటి వైద్యం అందిస్తే క్రిమిన్ కేసులు : ఎస్పీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లాలో ఆర్ఎంపీలు హద్దులు దాటి నకిలీ వైద్యం అందిస్తే క్రిమినల్ కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఐపీఎస్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స చేసి రోగులను,క్షతగాత్రులను డాక్టర్ల దగ్గరకు రెఫర్ చేయాల్సిన ఆర్ఎంపీ వైద్యులు వారే నేరుగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ఆర్ఎంపీ వైద్యులు నిరుపేదలు,గ్రామీణ ప్రజలు,నిరక్షరాస్యులే లక్ష్యంగా చేసుకొని వారికి వైద్యం అందించడం జరుగుతుందన్నారు.ఆర్ఎంపీ వైద్యులు తమ పరిధిలోని వైద్యం మాత్రమే చేయాలి తప్ప హద్దులు దాటి వైద్యం చేసినట్లు అయితే వారిపైగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదేవ విధంగా ప్రజలు నకిలీ వైద్యం అందించే వారి పట్ల,అలాగే ఆర్ఎంపీ వైద్యుల పట్ల అవగాహన పెంచుకోవాలని,తమకు చికిత్స చేయడానికి ఆ వైద్యులు అర్హులా..కాదా.. అనే విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఏమి తెల్సుకోకుండా నకిలీ వైద్యం ద్వారా చికిత్స చేసుకోవద్దని సూచించారు.నకిలీ వైద్యం వల్ల జరిగే కార్యకలాపాల వల్ల లా అండ్ అర్డర్ సమస్యలు రావడం జరుగుతుందన్నారు.ఇందుకుగాను నకిలీ వైద్యం అందించే వారిపై క్రిమినల్ కేసుల నమోదుతో కఠిన చర్యలు తీసుకవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.తమ ప్రాంతాల్లో ఎవరైనా నకిలీ వైద్యులు గాని తమ పరిధి దాటి వైద్యం అందించే ఆర్ఎంపీ వైద్యులు ఉన్నచో పోలీసు అధికారులకు గాని డైల్ 100కు గాని సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

-ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్,ఏప్రిల్ 16ప్రభాతవార్త

ముస్లీం,మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.ముస్లీం సోదరులు పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని ప్రభుత్వం అద్వర్యంలో ఆదివారం స్థానిక రెడ్డిబసిరెడ్డి ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే పట ్నం నరేందర్‌రెడ్డి,ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌లు హాజరైయ్యారు.ఎమ్మెల్యే,ఎంపీపీలను ముస్లీం సోదరులు సన్మానించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల పండుగలకు ప్రాధాన్యత కల్పిండం జరుగుతుందన్నారు. అందులో భాగంగా హిందువులకు బతుకమ్మ చీరలు,క్రిష్టియన్‌లకు క్రిస్మస్ కానుక,ముస్లీంలకు రంజాన్ తోఫా ఇఫ్తార్ తదితర కార్యక్రమాలతో ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీంలు కఠోర ఉపవాస దీక్షలతో అల్లాను ప్రార్థించడం జరుగుతుందన్నారు.రంజాన్ పండుగను ముస్లీం సోదరులు అనందోత్సవాల మధ్య జరుపుకోవా లన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ బుచ్చయ్య,రెవెన్యూ సిబ్బంది, ముస్లీం నాయకులు అబ్దుల్ వాహెబ్,బాబర్, పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్,బీఆర్ఎస్ నాయకులు నవాజోద్దిన్,మాజీ ఉపసర్పంచ్ ఎస్.ఎం.గౌసన్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు, మసీదుల ఇమాంలు,మౌజాన్ పాల్గొన్నారు.

## అందరివాడు... అండగా నిలిచేవాడు... మా అంజన్న

షాద్‌నగర్, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్నారని, ఆయన అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని పలువురు గిరిజన నాయకులు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను కొనియాడారు. నియోజకవర్గంలో గిరిజనుల అవసరాల కోసం షాద్‌నగర్ పట్టణంలో ఎకరా స్థలం, భవన నిర్మాణానికి 2 కోట్ల నిధులు కేటాయించడం హర్షదాయకమని, ఈ మేరకు గిరిజన నాయకులు ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మీయ సన్మానం సభ కార్యక్రాన్ని నిర్వహించి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను గజామాల, శాలువలతో సత్కరించి సేవాలాల్ చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ... గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే ఎమ్మెల్యే అంజన్న మా పాలిట మరో సేవాలాల్ అని, ఇలాంటి నాయకుడు తమకు దొరకడం తమ అదృష్టమని వారు కొనియాడారు. ఎమ్మెల్యే సహాకారంతో ముఖ్యంత్రి కేసీఆర్ షాద్‌నగర్ నియోజకవర్గంలోని గిరిజను అవసరాల కోసం ఎకరా స్థలం, రూ.2కోట్ల నిధులు కేటాయించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. అంతకుముందు గ్రామాలకు దూరంగా ఉండే తమ తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంతో తండాలు అభివృద్ధి వైపు దూసుకుపోతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ నిరంతరం అందుబాటులో ఉంటారని, నియోజకవర్గ ప్రజల అభివృద్దే ఆయన ధ్యేయంగా పనిచేస్తారని వారు కొనియడారు. రాబోయే ఎన్నికల్లో సహితం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను మూడోసారి గెలిపించుకొని మంత్రిగా చూసుకుంటామని వారు వాపోయారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసి, మాయమాటలు చెప్పిన గిరిజనులు నమ్మరని తండాల అభివృద్ధి మూమ్మటికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తోనే సాధ్యమైందని వారు ఖారకండిగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, సీనియర్ నాయకుడు మిట్టునాయక్, ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ రాష్ట్ర నాయకులు రాంబల్‌నాయక్ పాల్గొన్నారు.

